క్లుప్తంగా

నేడు జగనన్నకు చెబుదాం

ఆమదాలవలస రూరల్: ఆమదాలవలస మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ ఎస్.వాసుదేవరావు, తహసీల్దార్ ఎస్.గణపతిరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్ హాజరుకానున్నారన్నారు. మండలం, పట్టణంలో ప్రజలకు ఎటువంటి సమస్యలు ఉన్నా దరఖాస్తు రూపంలో నేరుగా ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఉన్నతాధికారులు హాజరవుతారన్నారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు హాజరుకావాలన్నారు.

150 మందికి వైద్య పరీక్షలు



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

బూర్జ: మండలంలోని గుత్తావల్లి గ్రామంలో ఆమదాలవలస బ్రాంచ్ కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, శ్రీకాకుళం మెడికవర్ ఆస్పత్రి సౌజన్యంతో గురువారం వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యులు డిలీప్‌కృష్ణ, కోటి, వైద్య సిబ్బంది పాల్గొని 150 మందికి తనిఖీలు నిర్వహించి మందులు అందజేశారు. మార్కెటింగ్ మేనేజరు లక్ష్మీప్రసన్న, ఏరియా మేనేజర్ వై.శ్రీనివాస్, సంతకవిటి బ్రాంచ్ మేనేజర్, సిబ్బంది, గ్రామస్తులు బొడ్డేపల్లి నాగరాజు, హెచ్.గోవిందరాజు, ఎస్.తవిటినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

రూ.5 లక్షలతో బస్ షెల్టర్ నిర్మాణం



నౌతళ జంక్షన్‌లో నిర్మించిన బస్ షెల్టర్

సారవకోట: మండలంలోని నౌతళ జంక్షన్‌లో మండల పరిషత్ సాధారణ నిధులు రూ.5 లక్షలతో బస్ షెల్టర్ నిర్మాణం చేపట్టారు. ఈ జంక్షన్లో బస్ షెల్టర్ లేకపోవడంతో ప్రయాణికులు ఎండ, వానకు ఇబ్బందిపడేవారు. ఈ విషయాన్ని స్థానిక నాయకులు ఎంపీపీ ఎంపీపీ చిన్నాల కూర్మినాయుడు దృష్టికి తీసుకెళ్లడంతో మండల పరిషత్ నుంచి నిధులు నిధులు కేటాయించారు.

రైతుకు ఉపయోగపడే పనులు చేపట్టాలి

సరుబుజ్జిలి: గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రైతులకు ఉపయోగపడే మరిన్ని పనులు చేయనున్నట్లు మండల ప్రత్యేకాహ్వానితుడు కిల్లి వెంకటగోపాల సత్యనారాయణ తెలిపారు. ఉపాధి హామీ సోషల్ ఆడిట్ గ్రామ సభ పురుషోత్తపురంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా చేపట్టిన పనులు, చేపట్టనున్న పనులు గురించి చర్చించారు. ఉపసర్పంచ్ పైడి నర్సింహప్పారావు, డీఆర్పీలు మహాలక్ష్మినాయుడు, రాజు, ఫీల్డ్ అసిస్టెంట్లు శ్రీరామ్మూర్తి, తవిటినాయుడు, వేతనదారులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న సర్పంచ్ ధర్మారావు, గ్రామస్తులు

కొత్తూరు: మండలంలోని మెట్టూరు బిట్-2 ఆర్ఆర్ కాలనీకి చెందిన లింగాల లోకమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. నిరుపేద కుటుంబం కావడంతో సర్పంచ్ యర్లంకి ధర్మారావుతోపాటు గ్రామస్తులు రూ.10,60 నగదును లోకమ్మ కుటుంబ సభ్యులకు గురువారం అందజేశారు.

ఫ్రీజర్ వితరణ



కొత్తూరు సామాజిక ఆస్పత్రిలో ఉంచిన ఫ్రీజర్

కొత్తూరు: మండలంలోని కుంటిభద్ర గ్రామం కేంద్రంగా పనిచేస్తున్న శ్రీభగత్ సింగ్ ట్రస్టుకు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ శ్రీకాకుళం జిల్లా యూనిట్ ప్రతినిధులు గురువారం ఫ్రీజర్‌ను గురువారం అందజేశారు. భగత్ సింగ్ జయంతి సందర్భంగా ఫ్రీజర్‌ను ట్రస్టు అధ్యక్షుడు నడిమింటి జగదీశ్వరరావుకు అందించారు. బాక్స్‌ను కొత్తూరు ప్రభుత్వ సామాజిక ఆస్పత్రిలో అందుబాటులో ఉంచుతున్నట్లు జగదీశ్వరరావు తెలిపారు. రవాణా ఖర్చులు చెల్లించి తీసుకువెళ్లొచ్చన్నారు. బాక్స్‌కు ఎటువంటి అద్దె చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. ఎవరికైనా అవసరం ఉంటే ట్రస్టు ఫోన్ 8106419489 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

ప్రజల ఆరోగ్యానికి సు'రక్ష'

- 30 నుంచి అక్టోబర్ 20వ తేదీ వరకు వైద్య పరీక్షలు



బూర్జ: మదనాపురంలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న బూర్జ



సరుబుజ్జిలి: సర్వే నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

సరుబుజ్జిలి: ప్రతిఒక్కరికీ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా వైద్యసేవలు అందజేస్తామని స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి సంతోష్‌కుమార్ తెలిపారు. మండలంలోని డకరవలస గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష సర్వేను గురువారం పరిశీలించారు. ఈ నెల 30 నుంచి జరగనున్న శిబిరాలను వినియోగించుకోవాలన్నారు. స్థానిక సర్పంచ్ సురవరపు తిరుపతిరావు, ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

మదనాపురంలో..

బూర్జ: మండలంలోని మదనాపురంలో జగనన్న ఆరోగ్య సురక్ష సర్వేను బూర్జ పీహెచ్‌సీ సిబ్బంది గురువారం నిర్వహించారు. వైకుంఠపురం పంచాయతీలోని బొడ్డపాడు, అల్లిపల్లిగూడ గ్రామాల్లో గుత్తావెల్లి పీహెచ్‌సీ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి తనిఖీలు చేశారు. వైకుంఠపురం సర్పంచ్ బొడ్డేపల్లి వెంకట సత్యం, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం..

ఎల్.ఎన్.పేట: జగనన్న ఆరోగ్య సురక్ష సర్వేతో గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్యం అవసరం అనుకునే వారిని గుర్తించటం జరుగుతుందని తురకపేట ప్రభుత్వ ఆస్పత్రి డాక్టర్ లక్ష్మీదీప్ అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో జరుగుతున్న సర్వేను గురువారం పరిశీలించారు. శుక్రవారం నాటికి సర్వే పూర్తి చేయాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందితో పాటు ఆశ కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలు సేకరిస్తున్నారన్నారు. రక్తపోటు, మధుమేహం, రక్త హీనత వంటి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

పేదల ఆరోగ్య సంరక్షణే ధ్యేయం

మెళియాపుట్టి: పేదల ఆరోగ్యానికి భరోసా కల్పించేందుకే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అన్నారు. మండలంలోని చాపర, పద్ద గ్రామాలలో ఇంటింటా సర్వే నిర్వహించారు.

చాపర పీహెచ్‌సీలో రేబిస్ దినోత్సవం

కుక్కకాటు వల్ల వచ్చే రేబిస్ వ్యాధిపట్ల అప్రమత్తంగా ఉండాని చాపర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది సూచించారు. గురువారం ప్రపంచ రేబిస్ దినోత్సవం సందర్భంగా అవగాహన కల్పించారు.

జగనన్న ఆరోగ్య సురక్ష షెడ్యూల్ విడుదల

ఆమదాలవలస రూరల్: ఈ నెల 30 నుంచి అక్టోబర్ 20వ తేదీ వరకు మండలంలో పలు గ్రామ పంచాయతీల్లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఎస్.వాసుదేవరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో ముందస్తుగా వైద్య సిబ్బంది సర్వే నిర్వహించినట్లు చెప్పారు. ఈ సర్వే ఆధారంగా ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు, ఉచితంగా పరీక్షలు నిర్వహించేందుకు ఈ వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మండలంలో బెలమాం గ్రామంలో ఈ నెల 30వ తేదీన జగనన్న ఆరోగ్య సురక్ష ప్రారంభించడం జరుగుతుందన్నారు. అక్టోబర్ 3న కలివరం, 4న రామచంద్రాపురం, 5న సైలాడ, 6న కొర్లకోట, 7న నెల్లిపర్తి, 9న నిమ్మతొర్లాడ, 10న కొరపాం, 11న కణుగులవలస, 12న కట్యాచార్యులపేట, 13న తోటాడ, 16న చింతలపేట, 17న చీమలవలస, 18న గాజులకొల్లివలస, 19న వంజంగి, 20న జొన్నవలస గ్రామ పంచాయతీల్లో ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఉంటుందన్నారు.

వైద్య శిబిరాలు.

బూర్జ: మండలంలోని ప్రతీ గ్రామ సచివాలయంలోనూ జగనన్న ఆరోగ్య సురక్షలో భాగంగా వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు బూర్జ పీహెచ్‌సీ వైద్యులు జి.రాజశేఖర్, ఐ.పావని తెలియజేశారు. ఈ నెల 30న డొంకలపర్తలో వైద్య శిబిరం నిర్వహిస్తామన్నారు.



మెళియాపుట్టి: చాపరలో రేబిస్ వ్యాధిపై అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బందిపీహెచ్‌సీ సిబ్బంది

13వ తేదీ వరకు వైద్య శిబిరాలు

ఎల్.ఎన్.పేట: ఈ నెల 30వ తేదీ నుంచి అక్టోబర్ 13వ తేదీ వరకు గ్రామ సచివాలయాల పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి సంబంధించి వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీడీఓ ఆర్.కాశీప్రసాద్ గురువారం ప్రకటనలో తెలిపారు. ఈ నెల 30వ తేదీన బొర్రంపేట, పెద్దకొల్లివలస గ్రామ సచివాలయాల్లో, అక్టోబర్ 3న పెద్దకొల్లివలసలో, 4న గొట్టిపల్లిలో, 5న మిరియాపల్లిలో, 6న బొత్తాడసింగిలో, 7న టి.కె.పురంలో, 9న కరకవలసలో, 10న చొర్లంగిలో, 11న పెద్దకోట-2లో, 12న రావిచెంద్రిలో, 13న యంబరాంలో వైద్య శిబిరాలు ఉంటాయన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



పాతపట్నంలో పాదయాత్ర చేస్తున్న లోతుగెడ్డ తులసీవరప్రసాదరావు

పాతపట్నం: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియజేయాలని వైఎస్సార్‌సీపీ జిల్లా కమిటీ కోశాధికారి లోతుగెడ్డ తులసీవరప్రసాదరావు అన్నారు. గురువారం పాతపట్నం మండలంలోని పాశీగంగుపేట, సీది, చంద్రయ్యపేట, కొరసవాడ మీదుగా పాతపట్నం ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు తులసీవరప్రసాదరావు రెండోరోజు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా తులసీవరప్రసాదరావు మాట్లాడుతూ అర్హులకు వలంటీర్ల ద్వారా ఇంటికే సంక్షేమ పథకాలను ప్రభుత్వం అందజేస్తుందన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు వైఎస్సార్‌సీపీని గెలిపించాలన్నారు. అభివృద్ధి, సంక్షేమం ఏమిటో నాలుగున్నరేళ్లలో సీఎం జగన్ చేసి చూపించారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి రెగేటి కన్నయ్యస్వామి, గంగు వాసు, లక్ష్మణరావు, తాతబాబు, శ్రీనివాసరావు, వెంకటకృష్ణ, సంజీవరావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

పరామర్శ



ఎంపీటీసీ రెడ్డి అపర్ణ కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పాతపట్నం: మండలంలోని ఆర్.ఎల్.పురం గ్రామానికి చెందిన ఎంపీటీసీ రెడ్డి అపర్ణ భర్త రెడ్డి రాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఎంపీటీసీ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి తెలిపారు. పాతపట్నం మేజర్ పంచాయతీ శివశంకర్‌కాలనీ-3కి చెందిన పాలకొండ మున్సిపల్ చైర్మన్ యందవ రాధాకుమారి భర్త, సచివాలయ అసిస్టెంట్ సర్వేయర్ వాన నాగు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. చైర్మన్ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు. రమణ, వైఎస్సార్‌సీపీ నాయకులు ఉన్నారు.

టేకు కలప సీజ్

కొత్తూరు: మండలంలోని గొట్టిపల్లి సమీపంలో అక్రమంగా నిల్వ ఉంచిన టేకు కలపను సిబ్బందితో కలిసి పట్టుకున్నట్లు సారవకోట ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ ఈశ్వరరావు గురువారం తెలిపారు. పట్టుకున్న కలపను సీజ్ చేశామన్నారు. కలప విలువ నిర్ధారించిన తరువాత కేసు నమోదు చేస్తామన్నారు.

ఉత్సాహంగా సాఫ్ట్‌టెన్నిస్ ఎంపిక పోటీలు

పాతపట్నం: జిల్లాస్థాయి స్కూల్ గేమ్స్ సాఫ్ట్‌టెన్నిస్ ఎంపిక పోటీలు గురువారం ప్రారంభమయ్యాయి. పాతపట్నం మార్కెట్ యార్డు ఆవరణలో విద్యార్థులకు క్రీడల ఎంపికలు జరిగాయి. బాలురు, బాలికల అండర్ 14, అండర్ 17 విభాగాల్లో క్రీడా పోటీలు జరిగాయి. జిల్లా స్థాయి క్రీడల్లో పాల్గొని ప్రతిభ కనబర్చనున్నారని పీడీ వై.శేఖర్‌బాబు తెలిపారు. వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు జి.అప్పన్న, పీఈటీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



జిల్లాస్థాయి పోటీల్లో ఎంపికైన క్రీడాకారులు

భగత్‌సింగ్ యువతకు స్ఫూర్తి



మెళియాపుట్టి: జలకలింగుపురంలో భగత్‌సింగ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న యువత



నరసన్నపేట: నరసన్నపేటలో భగత్‌సింగ్ చిత్రపటం వద్ద నినాదాలు చేస్తున్న ఏఐవైఎఫ్ కార్యకర్తలు

స్వాతంత్య్ర పోరాటయోధుడు భగత్‌సింగ్ ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. భగత్‌సింగ్ జయంతిని గురువారం నిర్వహించారు. భగత్‌సింగ్ విగ్రహాలు, చిత్రపటాల వద్ద నివాళులర్పించారు. బానిస సంకేళ్ల విముక్తి భగత్‌సింగ్ వీరోచితంగా పోరాడారని కొనియాడారు.

– సాక్షి నెట్‌వర్క్



సరుబుజ్జిలి: బసిమామిడివలసలో భగత్‌సింగ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఏఐవైఎఫ్ సభ్యులు



పాతపట్నం: ఎస్టీ సామాజిక భవనం వద్ద భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న నాయకులు

పలుచోట్ల అన్నసమారాధన



పాతపట్నం: అచ్చుతాపురంలో అన్నప్రసాదాలను వడ్డిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పాతపట్నం: మండలంలోని అచ్చుతాపురం గ్రామంలో వినాయక ఉత్సవాల్లో భాగంగా గురువారం ఏర్పాటు చేసిన అన్నసమారాధన కార్యక్రమంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి పాల్గొని అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. వేలాది మంది భక్తులు తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఏఎంసీ చైర్మన్ కె.అర్జునుడు, సచివాలయ మండల కన్వీనర్ సూర్యం, వైస్ ఎంపీపీ సవిరిగాన ప్రదీప్, మాజీ ఎంపీటీసీ జోగారావు, వైస్ సర్పంచ్ మమత, నాయకులు వరదరాజులు, రాము తదితరులు పాల్గొన్నారు.

కిలంతరలో..

బూర్జ: మండలంలోని అల్లెన పంచాయతీ కిలంతర గ్రామంలో వినాయక మహోత్సవాల్లో భాగంగా అన్నసమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



బూర్జ: కిలంతరలో అన్నసమారాధనలో పాల్గొన్న భక్తులు

దీపారాధన



సారవకోట: బ్రాహ్మణ వీధిలో దీపారాధన



పాతపట్నం: వినాయకుడు, శివలింగం, ఓం ఆకారంలో దీపాలు

పాతపట్నం: మండల కేంద్రంలోని శివశంకర్‌కాలనీ-4 వీధిలో ఏర్పాటు చేసిన వినాయక ఉత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి గణపతి మండపం వద్ద శివలింగం, వినాయకుడు, ఓం ఆకారాల్లోని దీపారాధనలు ఆకట్టుకున్నాయి. కాలనీకి చెందిన మహిళలు దీపాలు వెలిగించారు.

భక్తిశ్రద్ధలతో..

సారవకోట: మండల కేంద్రంలోని కర్ణం-బ్రాహ్మణ వీధిలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద గురువారం భక్తిశ్రద్ధలతో దీపారాధన చేపట్టారు. దీపాలను పలు ఆకృతులలో ఏర్పాటు చేశారు. అర్లి గ్రామానికి చెందిన రేడియో ఆర్టిస్టు యలమంచి తాతారావు ఆధ్వర్యంలో నాధస్వర కచేరీ ఏర్పాటు చేశారు.

గణనాథునికి చిన్నారుల పూజలు

కొత్తూరు: మండల కేంద్రంలోని అల్లు వీధిలో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహానికి చిన్నారులు పూజలు చేశారు. 21 రకాల వంటలతో స్వామికి నైవేద్యం పెట్టారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన చిన్నారులకు బహుమతులు అందజేశారు. దేవర వీధిలో పెన్నలు, గరిక పూసలతో పూజలు చేశారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఘనంగా నిమజ్జనం

నరసన్నపేట: మండలంలోని ఉర్లాం, చిక్కాలవలస, నడగాం గ్రామాల్లో వినాయక విగ్రహాలను గురువారం ఘనంగా నిమజ్జనం చేశారు. గ్రామాల్లో గణపతి విగ్రహాలను ఊరేగింపు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.



కొత్తూరు: అల్లు వీధిలో గణపతికి పూజలు చేస్తున్న చిన్నారులు



నరసన్నపేట: చిక్కాలవలసలో గణపతి ఊరేగింపులో పాల్గొన్న కమిటీ సభ్యులు, చిన్నారులు

జగనన్న ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం



కాలనీ ఇళ్ల నిర్మాణ పనులు పరిశీలిస్తున్న ఏఈ రమేష్

ఎల్.ఎన్.పేట: జగనన్న కాలనీ ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని గృహనిర్మాణ శాఖ ఏఈ కె.రమేష్ సూచించారు. మండలంలోని సుమంతాపురం గ్రామంలో జరుగుతున్న కాలనీ ఇళ్ల నిర్మాణం పనులు గురువారం పరిశీలించారు. ఇప్పటివరకు నిర్మించిన స్థాయిల మేరకు బిల్లులు చెల్లించటం జరిగిందన్నారు. ఇంటి నిర్మాణం పనులు పూర్తిచేసి అక్టోబర్ ఆఖరు నాటికి గృహప్రవేశాలు చేయాలని లబ్ధిదారులకు సూచించారు. ఎంత త్వరగా పనులు పూర్తిచేస్తే అంత వేగంగా బిల్లులు చెల్లించటం జరుగుతుందన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

నేడు ఆధ్యాత్మిక సత్సంగం

సారవకోట: మండలంలోని కిన్నెరవాడ గ్రామంలో గల పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి ఆలయ ప్రాంగణంలో శుక్రవారం ఆధ్యాత్మిక సత్సంగం నిర్వహించనున్నారు. ఈ మేరకు అర్చకులు సిద్ధయ్య స్వామి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయంలో ప్రత్యేక పూజలు, గోపూజ నిర్వహిస్తామన్నారు.